క్లుప్తంగా

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం లోని మైనార్టీ బాలుర కళాశాలలో ఇంటర్మీడియేట్ ప్రథ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూఖ్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంఈసీ , సీఈసీ గ్రూపుల్లో మొత్తం 80 సీట్లకుగాను మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బీసీలకు 10 సీట్లు, ఎస్సీలకు 4 సీట్లు, ఎస్టీలకు 4 సీట్లు, ఓసీలకు 2 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన పరిసర మండలాల్లో విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దవూర : మండల కేంద్రానికి చెందిన ఆవుల చెన్నకేశవులు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, నాయకులు రాంరెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, సురేష్, లింగస్వామి, శివానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

బాధితుడికి అండగా నిలిచిన ఉపాధి కూలీలు

- వైద్య ఖర్చులకు రూ.30వేల అందజేత



విరాళాలు సేకరిస్తున్న ఉపాధి కూలీలు

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కట్ల సాయిరామ్ ఒంటరి జీవితం గడుపుతున్నాడు. అతడికి ఇటీవల కళ్లు కోల్పోయి పక్షవాతంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని దీన స్థితిలో ఉన్నాడు. ఈవిషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్‌తో పాటు పాతనబోయిన సురేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల నుంచి విరాళాలు సేకరించి రూ.30వేలను శుక్రవారం బాధితుడు కట్ల సాయిరాం వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఉపాధి హామీ కూలీల నుంచి సేకరించిన విరాళాలతో సాయిరామ్‌కు ప్రస్తుతం నల్లగొండ పట్టణంలోని నవ్య ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేకల సతీష్, శివమణి, సంజయ్, ఈశ్వర్, అరవింద్, శ్రీను గౌడ్, నాగయ్య, సైదులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యంపై సంస్థ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని డీఎం బొల్లేద్దు పాల్ అన్నారు. శుక్రవారం స్థానిక డిపోలో జరుగుతున్న వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ద్వారా ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 415 మంది ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యసిబ్బంది ప్రశాంత్, మణిదీప్, సందీప్, అక్షిత, గీతాంజలిలను ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరిలు వారిని సత్కరించారు.

హజ్ యాత్రికులకు సన్మానం

మిర్యాలగూడ : పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని హజ్ యాత్రికులకు శుక్రవారం పట్టణంలోని అరాఫత్ మసీద్‌లో మిర్యాలగూడ హజ్ సొసైటీ డివిజన్ కార్యదర్శి అర్షద్‌ఖాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ముఫ్తీ ఇమ్రాన్, జాని, కమురుద్దిన్, షరీఫ్, ఏఎస్ఐ షరీఫ్, అఫ్సర్‌పాషా, నాజీమొద్దిన్, రియాజ్, ఖాసీం, మజీద్ అలి, నియమతుల్లా, బషీర్, ఖాదర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దిన్, హజ్ సొసైటీ సభ్యులు వాజిద్, ఇస్మాయిల్ ఉన్నారు.

మృతదేహంతో బంధువుల ఆందోళన

హాలియా : అనుముల మండలంలోని ఓ రైస్ మిల్లు ఎదుట ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి అనుముల మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలంలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన గండమల్ల చంద్రయ్య (50) లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో జీవనం సాగిస్తున్న గండమల్ల చంద్రయ్య శుక్రవారం హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. గతంలో అనుముల మండలంలో ఉన్న మిల్లు యజమాని మందలించిన కారణంగానే గండమల్ల చంద్రయ్య మృతి చెందాడంటూ కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి ఆ రైస్ మిల్లు ఎదుట మృతదేహాన్ని ఉంచి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న హాలియా ఎస్ఐ సతీష్ ఘటన స్థలం వద్దకు చేరుకొని బంధువులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు. మృతుడి చావుకు తమకు ఎలాంటి సంబంధం లేదని గత కొద్ది నెలల క్రితమే మృతుడు మిల్లులో పని మానివేసినట్లు మిల్లు యాజమాన్యం పేర్కొంది.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని తూర్పుపల్లిలో నిర్వహించి ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమే ఎజెండాగా పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా నరసింహారెడ్డి, నల్లగాసు జాన్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, రుక్మారెడ్డి, ఆలంపల్లి నరసింహ, దేవేందర్ పాల్గొన్నారు.



దేవరకొండ : తూర్పుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



వేములపల్లి : కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఉపాధి కూలీలను కోరుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రఘువీర్‌రెడ్డి విజయం ఖాయం

వేములపల్లి : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలను ఆయన కలిసి కాంగ్రెస్ ఓటు వేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 150 రోజుల్లో ఐదు గ్యారంటీలను అమలుచేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, ఎంపీటీసీ చైతన్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను, మధు, హాజి, శ్రీను, వినోద్, వెంకన్న, కృపయ్య పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో మొల్కచర్ల గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ..

త్రిపురారం : కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆరు గ్యారంటీపై ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. అంతకముందు గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బహునూతల నరేందర్, శ్రీనివాస్, ఐఎన్‌టీయూసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, ఎంపీటీసీ అంబటి రాము, నగేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్, నాయిని సంతోష్ కుమార్, రామయ్య, అంబటి కృష్ణ, సైదులు, సూరయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ దామరచర్ల మండలంలోని కల్లెపల్లిలో సీపీఐ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ దేశ సంపదను మోదీ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగానాయక్, జనార్దన్‌నాయక్, నెహ్రూనాయక్, ఎర్నాయక్, బుజ్జి పాల్గొన్నారు.

మసీద్‌ల వద్ద..

పట్టణంలోని అశోక్‌నగర్, సంతోష్‌నగర్‌లోని మసీదుల వద్ద శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎ.సలీం మాట్లాడుతూ ముస్లీం మైనార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, నాయకులు గౌస్, రఫి, ఫెరోజ్, రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం చందంపేట మండలంలోని ముర్పునూతల, హంక్యతండ, కాట్రావత్ తండాలలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, జెడ్పీటీసీ బుజ్జిలచ్చిరాం, రజిత, నాయకులు తిరుపతిరెడ్డి, రామకృష్ణ, ఎలిజర్ల వెంకులు, మూఢావత్ మోహన్, రాములు, రమేశ్, యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

పెద్దఅడిశర్లపల్లి : గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలలకు మౌలిక వసతులు కల్పించాలని అడిషనల్ డీఆర్‌డీఓ నవీన్‌కుమార్ అన్నారు. ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 1,2023 నుంచి మార్చి 31, 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.6కోట్ల50లక్షల ఖర్చుతో చేపట్టిన పనులపై డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు వీఎస్‌లు కలిసి బృందాలుగా ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామాలకు వెళ్లి తనిఖీలు చేపట్టగా పలు గ్రామాల్లో కొలతల్లో , మస్టర్లలో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ అడిషినల్ పీడీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో హరితహారం ద్వారా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలచారి, అంబుడ్స్‌మెన్ షౌరి, క్లస్టర్ ఏపీడీ బాలకృష్ణ, ఎస్ఆర్‌పీ తిరుపతి, ఎంపీడీఓ చంద్రమౌళి, ఏపీఓ శ్రీనివాస్, సాంకేతిక సహాయకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేధికలో మాట్లాడుతున్న అధికారులు

పారిశుధ్య సిబ్బంది సేవలు అభినందనీయం



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం వాసవి క్లబ్ అధ్వర్యంలో అక్షర తృతీయ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుదలతో పని చేస్తేనే ఒక గుర్తింపు అనేది ఉంటుందన్నారు. వాసవి, వనిత క్లబ్‌లు ముందుకు వచ్చి పారిశుధ్య కార్మికులకు గొడుగులు, చీరలు, లుంగీలు, టవల్‌స, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగరు నాగలక్ష్మి, ఇంటర్నేషనల్ అడిషినల్ ట్రెజరర్ తెడ్ల జవహార్ బాబు, క్లబ్ డిస్ట్రిక్ పీఆర్ఓ రాయపూడి భవాని, రీజినల్ చైర్ పర్సన్ వీరవల్లి పద్మావతి, జోన్ చైర్ పర్సన్ కొప్పు రావూరి రమాదేవి, వాసవి క్లబ్ వనిత సెక్రటరీ తల్లం పుష్పావతిలతో పాటు పలువురు సభ్యులు తదితరులున్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి, ప్రజలకు సంక్షేమం

హాలియా : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే దేశాభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నె రంజిత్ యాదవ్, రిక్కల ఇంద్రసేనారెడ్డి అన్నారు. నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం అనుముల మండలంలోని వీర్లగడ్డతండా, పంగవానికుంటతండా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెండె అనిల్‌కుమార్, బీజేపీ తండా, పంగవానికుంటతండా బూత్ అధ్యక్షులు మోహన్ కుమార్, శంకర్‌నాయక్, వినోద్, నాగ చైతన్య, శ్రీను, సేవా, రాములు, శంకర్, బాలాజీ, వేణునాయక్, బాలునాయక్, రవీంద్ర నాయక్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్, వెంకటేష్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సాంబశివగౌడ్, యాదగిరి, భరత్, దేవా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా : వీర్లగడ్డతండాలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు

పెద్దవూర : ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, రిక్కల ఇంద్రసేవారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని శిర్సనగండ్ల, తమ్మడపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కొత్తలూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, సులక వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, గోవిందు, శంకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతు ఇవ్వాలి



జైవీర్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

హాలియా : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి ప్రజలంతా మద్దతునివ్వాలని సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మున్నూరు కాపు సంఘం నేతలు శుక్రవారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. అనంతరం మున్నూరుకాపు సంఘం నేతలు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని మున్నూరుకాపు సంఘం మున్సిపాలిటీ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహను సంఘం నేతలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, హాలియా మున్సిపాలిటీ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు నరసింహ, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి నారాయణ, పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు నరేందర్, వెంకటయ్య, కొండలు, సంపతయ్య, పెద్ద పాండు, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని నందిపాడు మార్కండేయ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఉండి సంఘం బలోపేతం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావిరాల ప్రకాశ్, సత్యనారాయణ, రాపోలు కృష్ణమూర్తి, పున్నా శ్రీనివాస్, పున్నా సతీష్, దోర్నాల శ్రీనివాస్, కర్నాటి అంజనేయులు, పున్నా నాగేశ్వర్ రావు, పులిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15తేదీలోగా రుణమాఫీ

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు రుణమాఫీని ఆగస్టు 15వ తేదీలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 70లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీపీ రేఖారెడ్డి, నాయకులు యుగేందర్‌రెడ్డి, జానియాదవ్, వడ్త్య దేవేందర్‌నాయక్, బక్కలయ్య, జగన్నాయక్, జితేందర్, జితేంద్ తదితరులు పాల్గొన్నారు.

మాలల హక్కుల కోసం పోరాడిన పీవీ రావు

మిర్యాలగూడ టౌన్ : మాలల హక్కుల కోసం, తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు మాలమహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో పీవీ రావు 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆదేశాల మేరకు మాలల జాతీ కోసం తన ప్రాణాలను కొల్పోయిన మహానేత పీవీరావు జయంతిని వాడవాడల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నర్సయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసఫ్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వినయ్, సామ నగేష్, రవికుమార్, లతీఫ్ పాల్గొన్నారు.



పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

మిర్యాలగూడ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్‌రెడ్డి, పూల రవీందర్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రఘువీర్‌రెడి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నల్లగొండ, భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీస్‌ను ఏర్పాటు చేసిన ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పి.వెంకట్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

మానవత్వం చాటుకున్న జాలె బ్రదర్స్

చందంపేట : మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన చాట్ల రాంబాబు, సరిత దంపతుల కుమారుడు చాట్ల కిరణ్ పదిహేను రోజుల కిందట బైక్‌పై నుంచి జారీ పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జాలె నర్సింహారెడ్డి, జాలె తిలక్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2.50లక్షలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు. పెద్ద మొత్తంలో ఆర్థికసాయం అందజేయడంపై గ్రామస్తులు, బాధితుడి కుటుంబీకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మిర్యాలగూడ : కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన వేలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కాల్వపల్లి గ్రామంతోపాటు పలు గ్రామాలకు చెందిన ఆయా పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గుర్రంపోడు : మండలంలోని మొసంగి, జిన్నాయి చింత గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మొసంగి గ్రామానికి చెందిన ఎరడ్ల వెంకట్‌రెడ్డి, గోలి దుర్గయ్య, సైదులు, భిక్షం, అంజయ్య, మధు, ఏడుకొండలు తదితరులు, జిన్నాయిచింత నుంచి భూతం తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

దేవరకొండ : మండల పరిధిలోని మడమడక గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు.శుక్రవారం దేవరకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాడుగులపల్లి : మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. చిరుమర్తి తాజా మాజీ సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం, పాములపాడు ఎంపీటీసీ కళింగరెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన 200 మందికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆర్ కృష్ణయ్యపై దాడి హేయమైన చర్య

మిర్యాలగూడ టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాళహస్తిలో వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యపై టీడీపీ గుండాల దాడి హేయమైన చర్య అని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు మురళియాదవ్, నర్సింహ, నరేశ్ ఉన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యపై దాడికి పాల్పడిని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆ సంఘం నేతలు లింగయ్య, తదితరులున్నారు.

సీపీఐలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నర్సింహారెడ్డి

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నుండి సీపీఐలో చేరారు. శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి సమక్షంలో చేరారు. ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లా రంగారెడ్డి,కిన్నెర యాదయ్య,వలమల్ల ఆంజనేయులు, గోవర్ధన్, జంగయ్య పాల్గొన్నారు.

నల్లగొండలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి దేవరకొండ పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. విద్యావంతుడు, రైతుబిడ్డ అయిన కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే తెలంగాణ ఎడారిగా మారుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాయకులు కిషన్‌నాయక్, రమేశ్‌నాయక్, రవి పాల్గొన్నారు.

చింతపల్లి : మిర్యాలగూడల నుంచి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్, బీజేపీలో వణుకు మొదలైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలిపించాలని కోరుతూ రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నాయకులు బీల్యానాయక్, రమేశ్‌నాయక్, కిషన్‌నాయక్, వెంకటరెడ్డి, గిరిధర్, అశోక్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సాగర్ అభివృద్ధి

త్రిపురారం : సాగర్ నియోజక వర్గంలో అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జానారెడ్డి చేసింది శూన్యమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్ నాయక్, జానయ్య, సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మరు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్, దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, బీఆర్ఎస్ మండల నాయకులు అల్లి పెద్దిరాజులు అన్నారు. శుక్రవారం మండలంలోని రాజవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, పుల్లంరాజు, అంజి పాల్గొన్నారు.



దేవరకొండ: రోడ్ షోలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



త్రిపురారం : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భగత్, చిత్రంలో ఎమ్మెల్సీకోటిరెడ్డి, అభ్యర్థి

భారీ మెజార్టీతో గెలిపించాలి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నేత సిద్ధార్థ, నాయకులు నాగార్జునచారి, శ్రీనివాస్‌రెడ్డిలు నాయకులు, అలాగే పట్టణంలోని ఇస్లాంపుర 47వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ నజీమాహుస్సేన్ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగయ్య కోరారు. శుక్రవారం ఆయన పట్టణంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరేందర్, ఉమా, చంద్రయ్య, సైదులు, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.